


# హక్కుల కోసం పోరాడుతే ముందస్తు అరెస్టులు చేయించడం దుర్మార్గమైన చర్య

### జాతీయ మాల మహా నాడు పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య

వాయిస్ టుడే ములుగు జిల్లా బ్యూరో సెప్టెంబర్ 8: జిల్లా ,నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన ముట్టడికి జాతీయ మాల మహానాడు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్ట డికి బయలుదేరిన జాతీయ మాల మహా నాడు నాయకులను మంగపేట పోలీసులు ఉదయమే ఇంటికి వెళ్లి ముందస్తు అరె స్టులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం అత్యంత దారుణ మని చిట్టి మల్ల స మ్మయ్య ఆవే దన వ్యక్తం చేశారు.ఇ ప్పటికైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభు త్వం కళ్లు తెరిచి జీవో నంబర్ 99 సవ రించి రోస్టర్ పాయిం ట్ 22 నుండి 16 ప్యాంటు తగ్గించాలి మాల విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా మా లలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టు చేసి అడ్డుకు న్నా కూడా రాబోయే రోజుల్లో ఈ ప్రభు త్వానికి తగిన బుద్ధి చెప్తారని చిట్టి మల్ల సమ్మయ్య హెచ్చ రించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ములుగు జిల్లాలో అనేకమంది మాల సోదరులను ఈ కాం గ్రెస్ ప్రభుత్వం నిర్బం ధించి ఆపినంత మా త్రాన ఈ ఉద్యమం ఆగదని మళ్లీ జాతీ య మాల మహా నాడు పిలుపుమేరకు పెద్ద ఎత్తున ఉద్య మించి ఈ ప్రభుత్వా నికి తగిన బుద్ధి చె ప్తామని అన్నారు. ముందస్తు అరెస్టు అయినా వారి లో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్య,రాష్ట్ర కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్,జిల్లా అధ్య క్షులు కర్రీ శ్యాంబా బు,మండల అధ్య క్షులు మంచాల నాగేంద్ర కుమార్,జిల్లా నాయకులు కర్రీ శ్రీను,బియ్యం శ్రీను, గంగేర్ల వెంకటేశ్వర్లు, జానపట్ల జయరాజు, ఉన్నారు.

# మండల కమిటీ ఎన్నిక

### ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కుమారస్వామి గౌడ్.



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 8, ( వాయిస్ టుడే ప్రతినిధి) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో సోమవారం రోజునతెలంగాణ గీత కార్మిక సంఘం నూతన మండల కమిటీ భీమదేవరపల్లి శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లాల గంగాధర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు సారా వెంకటేష్ గౌడ్, మంద రమేష్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గీతా కార్మికులు సొసైటీ అధ్యక్షులు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బుర్ర సమ్మయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిగా మాచర్ల కుమారస్వామిగౌడ్, గౌరవ అధ్యక్షులుగా కృష్ణమూర్తి గౌడ్, గౌరవ సలహాదారులుగా తాళ్లపల్లి సదానందం గౌడ్, గుర్రపు రమేష్ గౌడ్, జానా సారయ్య గౌడ్, జానా రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులుగా వంగ శ్రీనివాస్ గౌడ్, వల్లాల రాజమౌళి గౌడ్, కాసగోని రవి గౌడ్, బుర్ర సమ్మయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా గోపగాని సమన్ గౌడ్, కాసగోని రవీందర్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, గీతా కార్మికులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఖరారు

### రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 8: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రెండవ సాధారణ ఎన్నికలు ( ఎంపీటీసీ/ జెడ్పిటిసి -2025) నిర్వహణలో భాగంగా, మండల ప్రజా పరిషత్ జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారాల కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం తయారుచేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్లో జాబితాను రాజకీయ పార్టీ నాయకులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,048 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,045, మహిళలు 3,43,979 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు.4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు చేసుకోవడం కోసం ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని, నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కొత్త పేర్లు చేర్పులు ఉండబోవు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఓట్లు బదిలీ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాలు యధాతరంగా కొనసాగుతాయని, వాటిలో ఎటువంటి మార్పులు ఉండబోవని ఆయన అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ , నోముల రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మూడు వ్యవసాయ చట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచిన ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం

### ప్రధానమంత్రి దిష్టిబొమ్మదగ్ధం యూరియా కొరత తీర్చాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 9 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియా అందించని కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేక నరేంద్ర మోడీ యూరియా పంపించడం లేదు ఇక్కడ తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎంపీలు 8 మంది ఉన్న యూరియా గురించి మాట్లాడని అసమర్థులు ఇవాళ మన తెలంగాణ రాష్ట్ర ఎంపీలు అలాగే హుస్నాబాద్ నియోజకవర్గం బి ఆర్ఎస్ నాయకులు కొంతమంది అతి ఉత్సాహంతో రైతులకు యూరియా టోకెన్స్ ఇస్తామని మంత్రి క్యాంప్ కార్యాలయం వైపు తీసుకువచ్చి నిరసన తెలిపినారు ఇవాళ వారిని సూటిగా అడుగుతున్నాం యూరియా తీసుకాచే దానిలో ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు వారి యొక్క వైఫల్యం అయితే మీరు అంబేద్కర్ చౌరస్తాకు చర్చకు సిద్ధమా అని అడుగుతున్నాం

అంతేకానీ ఈరోజు గ్రామీణ ప్రాంతంలో బి ఆర్ఎస్ యొక్క ఉనికిని కోల్పోతున్నామని వారి సొంత పార్టీలో కవిత వారు 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న నాడు వారు చేసిన అవినీతిని బయటపెడుతుంటే వారికి ఎక్కడ గ్రామాలలో ప్రజలు తిరగబడతారని భయంతో యూరియా గురించి రైతులను పక్కదారి పట్టిస్తున్నారు అంతేకానీ యూరియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నరేంద్ర మోడీ దగ్గరికి 17 సార్లు వెళ్లి నాకు యూరియా నా తెలంగాణ రాష్ట్రానికి అవసరమని చెప్పడం జరిగినది అయినా వారు స్పందించకుండా వారు యూరియా పంపించలేదు ఇక్కడున్న బిజెపి ఎంపీలు ఈరోజు కూడా నరేంద్ర మోడీ గారిని మా రాష్ట్రానికి యూరియా కావాలని అడిగిన దాఖలాలు లేవు ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ గారిని ప్రెస్ మిత్రుడు అడుగుతే దాట వేసుకుంటూ వెళ్లిన అసమర్థుడు కడవు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపి అని అంటున్నాం

కానీ ఆనాడు తెలంగాణ రాష్ట్రం కావాలి అని చెప్పేసి కాంగ్రెస్ పార్టీఅధికారంలో ఉన్న కేంద్రం మీద పోరాటం చేసి పార్లమెంటులో గళం విప్పి తెలంగాణ కోసం పోరాటం చేసి తెలంగాణ సాధించిన నాయకుడు పొన్నం ప్రభాకర్ గారు అలాంటి ఉద్యమ నాయకుల్ని తప్పు పట్టడం

ఇక్కడి ప్రాంత బి ఆర్ఎస్ నాయకుల మూర?త్వం

అంతేగాని ఏ కోణం నుంచి కొంచెం అవకాశం ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఈ ప్రాంతం అభివృద్ధి కోసమే తాపత్రయపడే నాయకుడు ప్రభాకర్ అన్న గారు

ఈ ప్రాంత ప్రజలు ప్రభాకర్ అన్నను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారు అని చెప్పేసి తను వారానికి మూడు రోజులు హుస్నాబాద్ క్యాంప్ ఆఫీస్ లోనే ఉంటూ ప్రభుత్వ పరిపాలన కోసం హైదరాబాదులో ఉన్న అనుక్షణం హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేస్తున్న నాయకుడు అతని అభివృద్ధిని ఊర్వలేక వీరు చేస్తున్న కుట్రలే తప్ప రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకునే బాధ్యత మాదే

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం సేవ చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అంతేకానీ ఈ ప్రాంత ఎంపీ నీ ప్రెస్ మిత్రులు యూరియా గురించి అడగగా తప్పించుకొని పోయే ఇప్పటికైనా ఈ ప్రాంత రైతులకు యూరియాను తీసుకురావాలని కోరుకుంటున్నాం.

# జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు వినియోగించుకోవాలి : ఎస్పీ డి.జానకి




మహబూబ్నగర్ జిల్లా వాయిస్ టుడే సెప్టెంబర్ 8 : మహబూబ్నగర్ సెప్టెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డి. జానకి, తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులు, వంటి వివిధ కేసుల్లో ఇరువర్గాల మధ్య రాజీకి అవకాశం ఉంటుందని వివరించారు. రాజీయే రాజమార్గం. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బును వృథా చేసుకోవద్దు. జుడీషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి" అని ఎస్పీ సూచించారు.

జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలనుకుంటే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు.



# అట్టహాసంగా సుల్తానాబాద్ జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-08 వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే క్రీడా పోటీల్లో భాగంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి పోటీలు సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా ఎస్ జి ఎఫ్ అండర్ పద్నాలుగు పదిహేడు సంవత్సరాల బాలికల కబడ్డీ, ఖో ఖో వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య, పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సురేష్, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఎస్ జి ఎఫ్ పేరిట క్రీడా పోటీలు నిర్వహిస్తుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, దేహ దారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. ఇటీవల ప్రపంచస్థాయి అర్చరి పోటీలలో పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు మండలానికి చెందిన చికిత గోల్డ్ మెడల్ సాధించడం మనకు గర్వకారణం అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులంతా మీకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని రాణించాలని అన్నారు. జోనల్ స్థాయి పోటీలలో సత్తా చాటిన మండలం సుల్తానాబాద్ జోనల్ స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, జట్లు మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటాయి.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ పాఠశాల హెడ్మాస్టర్ రత్నాకర్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరి శెట్టి తిరుపతి, జోనల్ కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి ప్రణయ్, సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, వివిధ మండలాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్,వెంకటేష్, ఆసియా,సంధ్య,శ్రీవాణి, వెంకటలక్ష్మి,హరికృష్ణ, రాజేందర్,విష్ణు,శ్రీకాంత్, శ్రీనివాస్,సంపత్,ఇక్బాల్, సత్యం,శివ,అజ్జు,సతీష్ పాల్గొన్నారు..



# హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడి

### జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అధ్యర్యంలో నియోజకవర్గం నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 9 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ఇంచార్జి అరె కిశోర్ అధ్యర్యంలో GO No. 99 మరియు రోస్టర్ విధానంలో మార్పు కోసం ఈరోజు హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు పాల్గొన్నారు, హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి చౌరస్తా నుండి పాదయాత్ర చేసుకుంటూ మంత్రి క్యాంపు కార్యాలయం వరకు చేరుకొని నిరసన తెలిపి GO No. 99 ప్రతులను నిప్పు పెట్టి రోస్టర్ పాయింట్లను సవరించాలని నిరసన తెలిపి, క్యాంప్ కార్యాలయం ఇంచార్జికి వినతిపత్రం ఇచ్చారు, ఈసందర్భంగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన GO 99, రోస్టర్ విధానం ద్వారా మాలలకు విద్య, ఉద్యోగం అవకాశాలలో తీవ్ర నష్టం జరుగుతుందని,జీవో 99 సవరణ చేసి రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కు తగ్గించాలని డిమాండ్ చేసినారు అనంతరం మంత్రి కార్యాలయం లో వినతి పత్రం అందచేసినారు, ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, రాష్ట్ర మహిళా ఉపాధ్యకురాలు దండి లక్ష్మి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ జాల శ్రీనివాస్,హన్మకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోడుముంతల వెంకటస్వామి, కరీంనగర్ జిల్లా కార్యదర్శ ఎర్రల శ్రీనివాస్, జిల్లా నాయకులు సొల్లు రాజు, కోహెడ మండల నాయకులు సుంకే మొండయ్య, గద్దల రమేష్,సైదాపూర్ మండల ప్రధానకార్యదర్శి కాసర్ల రమేష్, అక్కన్నపేట మండల బాధ్యులు గిరిమల్ల గిరిప్రసాద్, మాసం కొమురయ్య,ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, చిగురుమామిడి, అక్కన్నపేట,హుస్నాబాద్ మండలాల, గ్రామాల,మాల మహానాడు అధ్యక్షులు, కార్యకర్తలు, కుల బంధావులు పాల్గొన్నారు..

# గురుకులంలో పూర్వ విద్యార్థుల సహకారంతో బోర్ ఏర్పాటు



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 8 వాయిస్ టుడే ప్రతినిధి: బీసీ గురుకులంలోని విద్యార్థుల అవసరాల కోసం పూర్వ విద్యార్థుల సహకారంతో సోమవారం పాఠశాల ప్రాంగణంలో కొత్త బోరు వేశారని బోర్ విజయవంతం అయిందని ప్రిన్సిపల్ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నావా (నాగార్జున సాగర్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం) వారి సహకారంతో 2003 బ్యాచ్ కి చెందిన మునుకుంట్ల భానుప్రసాద్ సహాయం తో 2వ బోరు త్రవ్వించటం జరిగింది. అద్భుతంగా బోర్ సక్సెస్ అయ్యింది మొదట సిఐ శ్రావణ్ సహాయం తో మొదటి బోర్ నేడు రెండవ బోర్, మూడవ బోరు తో విద్యార్థులకు ఎంతో ఉపయోగం జరుగుతుందని ఆయన అన్నారు.. మా పాఠశాల అభివృద్ధి లో మావెన్నెంటే ఉండి మాకు అన్నివిధాలుగా ప్రోత్సాహం, సహకారం అందిస్తున్న గురుకుల సెక్రటరీ సైదులు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-08 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలోని గ్రామ సమైక్య సంఘం సభ్యులకు మహిళా చట్టాలపైఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారిత కేంద్ర దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం చైల్డ్ కౌన్సిలర్ డి. వెంకటస్వామి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, బాల్య వివాహాలను అరికట్టాలని, మాదకద్రవ్యాల నివారణ, పోక్సో చట్టం గురించి తెలియజేశారు. అనంతరం చైల్డ్ లైన్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి చట్టం, మెన్స్ట్రువల్ హైజీన్, సైబర్ నేరాల గురుంచి, గృహ హింస చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం, అంగన్వాడీ సేవలు, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, షి టీం సేవలు మహిళలకు లబ్ధి చేకూరే,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీసీ టి. అరుణ, విఓఏ కె. మమత సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

